


**హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట**

## ఎల్లవేళల

వేళ అనగా సమయానికి సంబంధించినది. మన దైనందిన జీవితంలో చాలా వేళలు ఉన్నాయి.ఉదాహరణకు చూస్తే ఉదయపు వేళ, మధ్యాహ్నపు వేళ, సాయంత్రపు వేళ, రాత్రి వేళ ఇలా ఉంటాయి. ఎల్లవేళ అనగా అన్ని సమయాల్లో అని అర్థం.

అయితే ఒక్కొక్క పనిని ఒక్కొక్క వేళలో చేస్తూంటాము. ఆఫీసుకు సిద్ధపడడానికి ఉదయపు వేళ ఉంటుంది. కుటుంబ పోషణ కొరకు పనులు చేసుకోవడానికి ఒక వేళ ఉంటుంది. నిద్రించడానికి ఒక వేళ ఉంటుంది.

అన్ని వేళలో ఒకే పని చేయటం కుదరదు. మరి దేవుని పని విషయంలో అయితే మన సమయం అంతా ఎలా ఉపయోగించాలో ఏ వేళలో ఏం పని చేయాలో చూద్దాము.

**1. ఎల్లవేళల దేవునిని కీర్తించాలి:- కీర్త 34:1**

**నేనెల్లప్పుడు** యెహోవాను **సన్నుతించెదను.** నిత్యము ఆయన కీర్తి నా నోట నుండును.

**2. ఎల్లవేళల దేవుని** సన్నిధిలో **హృదయములు కుమ్మరించాలి:- కీర్త 62:8**

జనులారా, **యెల్లప్పుడు** ఆయనయందు నమ్మిక యుంచుడి. ఆయన సన్నిధిని **మీ హృదయములు కుమ్మరించుడి.** దేవుడు మనకు ఆశ్రయము.

**3. ఎల్లవేళల నీతిననుసరించాలి:- కీర్త 106:3**

న్యాయము ననుసరించువారు **ఎల్లవేళల నీతి ననుసరించి నడుచుకొనువారు ధన్యులు**

**4. ఎల్లవేళల న్యాయవిధుల మీద ఆశ కలిగియుండాలి:- కీర్త 119:20**

నీ న్యాయవిధులమీద నాకు **ఎడతెగని ఆశకలిగియున్నది.** దానిచేత నా ప్రాణము క్షీణించుచున్నది.

**5.ఎల్లవేళల మంచి విషయములో ఆసక్తి కలిగియుండాలి:- గలతీ 4:18**

నేను మీయొద్ద ఉన్నప్పుడు మాత్రమే గాక **యెల్లప్పుడును మంచి విషయములో ఆసక్తిగా**నుండుట యుక్తమే.

**6. ఎల్లవేళల సమాధానము:- 2థెస్స 3:16**

సమాధానకర్తయగు ప్రభువు తానే **యెల్లప్పుడును** ప్రతి విధముచేతను మీకు సమాధానము అనుగ్రహించును గాక. ప్రభువు మీకందరికి తోడైయుండును గాక.

**7. ఎల్లప్పుడు స్తుతియాగము: హెబ్రీ 13:15**

కాబట్టి ఆయనద్వారా మనము దేవునికి ఎల్లప్పుడును స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు, జిహ్వాఫలము అర్పించుదము.

**8. ఎల్లప్పుడు నిరీక్షణ: కీర్తన 71:14**

నేను ఎల్లప్పుడు నిరీక్షింతును నేను మరి యెక్కువగా నిన్ను కీర్తింతును.

9. ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి:

ఫిలిప్పి 4:4:ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి.

**10. ఎల్లప్పుడు మేలైనది అనుసరించుట:1థెస్స 5:15**– ఎవడును కీడునకు ప్రతికీడు ఎవనికైనను చేయకుండ చూచుకొనుడి మీరు ఒకని యెడల ఒకడును మనుష్యులందరి యెడలను ఎల్లప్పుడు మేలైనదానిని అనుసరించి నడుచుకొనుడి. ఎల్లప్పుడును సంతోషముగా వుండుడి. యెడతెగక ప్రార్థన చేయుడి.

**11. ఎల్లప్పుడు ప్రార్థన చేయుడి :1థెస్స 5:15**– ఎవడును కీడునకు ప్రతికీడు ఎవనికైనను చేయకుండా చూచుకొనుడి మీరు ఒకని యెడల ఒకడును మనుష్యులందరి యెడలను ఎల్లప్పుడు మేలైనదానిని అనుసరించి నడుచుకొనుడి. ఎల్లప్పుడును సంతోషముగా ఉండుడి. యెడతెగక ప్రార్థన చేయుడి.

12. ఎల్లప్పుడు దేవునికిష్టమైన కార్యము చేయుట:

**యోహాను 8:29**– నన్ను పంపినవాడు నాకు తోడైయున్నాడు. ఆయన కిష్టమైన కార్యము నేనెల్లప్పుడును చేయుదును గనుక ఆయన నన్ను ఒంటరిగా విడిచిపెట్టలేదని చెప్పెను.

దేవుడు ఎల్లప్పుడు చేయుటకు ఇష్టపడని కార్యములు:

**1. దేవుడు ఎల్లప్పుడు వ్యాజ్యెమాడువాడు కాడు**

**కీర్తన 103:9**– ఆయన ఎల్లప్పుడు వ్యాజ్యెమాడువాడు కాడు ఆయన నిత్యము కోపించువాడు కాడు.

**2. దేవుడు ఎల్లప్పుడు కోపించు వాడు కాడు**

**యెషయా 57:16**– నేను నిత్యము పోరాడువాడను కాను. ఎల్లప్పుడును కోపించువాడను కాను. ఆలాగుండిన యెడల నా మూలముగా జీవాత్మ క్షీణించును నేను పుట్టించిన నరులు క్షీణించిపోవుదురు.

**యిర్మీ 3:12**– నీవు వెళ్లి ఉత్తర దిక్కున ఈ మాటలు ప్రకటింపుము– ద్రోహినివగు ఇశ్రాయేలు, తిరిగి రమ్ము; ఇదే యెహోవా వాక్కు. మీమీద నా కోపము పడనీయను, నేను కృపగలవాడను గనుక నేనెల్లప్పుడు కోపించువాడను కాను ఇదే యెహోవా వాక్కు.

**3. దేవుడు ఎల్లప్పుడు వాదించువాడు కాడు:**

**ఆది 6:3**– అప్పుడు యెహోవా– నా ఆత్మ నరులతో ఎల్లప్పుడును వాదించదు; వారు తమ అక్రమ విషయములలో నరమాత్రులై యున్నారు. అయినను వారి దినములు నూట ఇరువది యేండ్లగుననెను

## Negative:

**1. భక్తిహీనులు ఎల్లప్పుడు ధనవృద్ధి చేసికొనువారు:**

**కీర్తన 73:12**-ఇదిగో ఇట్టి వారు భక్తిహీనులు వీరు ఎల్లప్పుడు నిశ్చింతగలవారై ధనవృద్ధి చేసికొందురు.

**2. సాతాను ఎల్లప్పుడు జనములను హతముచేయువాడు:**

**హబక్కూకు 1:17**- వాడు ఎల్లప్పుడును తన వలలో నుండి దిమ్మరించుచుండవలెనా? ఎప్పటికిని మానకుండ వాడు జనములను హతము చేయుచుండవలెనా?

ప్రియ సంఘమా! మరి వాక్యము సెలవిస్తుంది ఏంటంటే దేవున్ని స్తుతించటం, కీర్తించటం, ఆరాధించటం లాంటి పనులు ఎల్లవేళల చేయాలి అని మరి మన సమయాన్ని దేవునికి ఇస్తున్నామా?

ఏ వేళ మనం దేవునికి ఇస్తున్నాము? ఎన్ని వేళలు మనం ఇచ్చల కోసం వాడుకుంటున్నాము? మార్చుకుందాం! అన్ని వేళలలో దేవునితో ఉండటం నేర్చుకుందాం.